జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, ఏప్రిల్ 29, 2026 పేజీలు:8





# పేరూరు స్ఫూర్తి... రాష్ట్రానికి మార్గదర్శి

## - 75 ఏళ్ల ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవాల్లో ఐక్యత, అభివృద్ధి సందేశం



**కౌకుంట్ల, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ):** ఏడు దశాబ్దాల విద్యా వైభవాన్ని సాక్షిగా చేసుకుంటూ పేరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల వజ్రోత్సవ వేడుకలు ఆదివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకతో గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. వేలాది మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై కలవడం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఉదయం ప్రభాతబేరీతో ప్రారంభమైన కార్యక్రమం పాఠశాల ఆవరణలో వందేమాతరం, జనగణమన, జయ జయహే తెలంగాణ గీతాలతో ఘనంగా ప్రారంభమైంది. నాటి గురువులకు రెడ్ కార్పెట్ పరచి, పూర్ణకుంభంతో, పూల వర్షంతో స్వాగతం పలికిన దృశ్యాలు భావోద్వేగాన్ని రేకెత్తించాయి.

# మహబూబ్‌నగర్‌లో ఘనంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభం

## - మంత్రి జూపల్లి, వి.వి. లక్ష్మీనారాయణ హాజరు
## - నాణ్యమైన విద్యపై దృష్టి



# జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రంగం సిద్ధం



**కొల్లాపూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎస్ఈసీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నీ అనుకూలించినట్లయితే మే నెలలోనే ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. 10.07.2025 నుంచి 05.02.2026 వరకు కేంద్ర ఎన్నికల సంఘం నవీకరించిన జాబితాలో నియోజకవర్గాల్లోని అదనపు ఓటర్ల వివరాలను మండలాల వారీగా గుర్తించి, వాటిని సంబంధిత పంచాయతీ పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న జాబితాలకు జత చేయాలని హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాల కలెక్టర్లను ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది.వీటి ఆధారంగా ఎంపీటీసీ జడ్పీటీసీల పరిధిలోని గ్రామ పంచాయతీలు పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలను రూపొందించాలని తాజాగా ఉత్తర్వులను జారీ చేసింది. ఈ జాబితాలను జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ధ్రువీకరణ అనంతరం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) యూజర్ మాన్యువల్ సూచనల ప్రకారం పోలింగ్ సెంటర్లకు అనుసంధానించాలని పేర్కొంది.



## పేరూరు స్ఫూర్తి...
# రాష్ట్రానికి మార్గదర్శి

ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 75 ఏళ్ల క్రితమే విద్య అవసరాన్ని గ్రహించి పాఠశాల స్థాపించిన కీర్తిశేషులు కేకే రెడ్డి దూరదృష్టిని కొనియాడారు. విద్య కోసం అప్పుడే పోరాడిన పేరూరు గ్రామం నేడు అభివృద్ధిలో ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు.

గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైన శృతి అరవింద్ కుమార్ రెడ్డి నాయకత్వాన్ని ప్రశంసిస్తూ... విభేదాల రాజకీయాల మధ్య ఐక్యతను కాపాడుకోవడం పేరూరు ప్రత్యేకత అని అన్నారు.

అభివృద్ధి హామీలు వెల్లువ

పేరూరు అభివృద్ధికి కీలక నిర్ణయాలను మంత్రి ప్రకటించారు. గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణం ఖాయం చేస్తామని, యువతకు క్రీడా వసతులు కల్పిస్తామని తెలిపారు. అలాగే పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం తన బాధ్యతగా స్వీకరించారు.

"ఈ కార్యక్రమానికి రాకపోయి ఉంటే జీవితంలో ఒక గొప్ప క్షణాన్ని కోల్పోయేవాడిని... పేరూరు చూపించిన విద్యాస్ఫూర్తి రాష్ట్రానికి ఆదర్శం" అని మంత్రి భావోద్వేగంతో అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం విద్య, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చి విద్యా వ్యవస్థలో మార్పు తీసుకొచ్చామని తెలిపారు.

"విద్యే పేరూరి బలం" -- ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... 1950లోనే విద్య ప్రాధాన్యతను గుర్తించిన గ్రామ పెద్దలు, ముఖ్యంగా కేకే రెడ్డి



సేవలు చిరస్మరణీయమని అన్నారు. పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. విద్యార్థుల కోసం 60 సైకిళ్లను పంపిణీ చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ పాఠశాల భవిష్యత్తులో శతజయంతి వేడుకలు కూడా జరుపుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, నిర్వాహకులు ఈ వేడుకను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించగా, పేరూరు మరోసారి ఐక్యతకు, విద్యా ప్రగతికి చిరునామాగా నిలిచింది.



## జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రంగం సిద్ధం

ఆ డేటాలో ఏవైనా తేడాలున్నట్లు గమనిస్తే వాటిని ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల సంఘానికి నివేదించాలని ఎస్ఈసీ సూచించింది. వాటిని ఆమోదించిన తర్వాత ముసాయిదా జాబితాలను గ్రామాల వారీగా విడుదల చేయనున్నారు. అభ్యంతరాలు సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకొని తుది జాబితాను విడుదల చేస్తారు. ఆ తర్వాత పోలింగ్ సెంటర్లు బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర ఏర్పాట్లను చేయనున్నారు.ఎంపీటీసీ జడ్పీటీసీలకు చివరిసారిగా 2019 మే 6, 10, 14వ తేదీల్లో ఎన్నికలు జరగ్గా వెంటనే రిజల్ట్స్ ప్రకటించారు. జూన్‌లో ఎంపీపీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్లను ఎన్నుకున్నారు గత ఏడాది జూన్ నెలతో వారి పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తోంది వాస్తవానికి రెండు దశల్లో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేయగా నామినేషన్ల స్వీకరణ మొదలైంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అక్టోబరు 9వ తేదీన హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అనుమతితో గ్రామ పంచాయతీలు పురపాలక సంఘాలకు ఎన్నికలను నిర్వహించారు. రిజర్వేషన్ల విధానాన్ని ప్రకటించిన అనంతరం దానికి అనుగుణంగా ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు సైతం హైకోర్టు అనుమతితో మే నెలలో నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా సమాచారం.

## నగరంలో పండుగలా 'హ్యాపీ సండే'

**- ప్రజలతో కలిసిన మేయర్, అధికారుల సందడి -- ఉల్లాసంతో మారుమోగిన మహబూబ్‌నగర్**




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 'హ్యాపీ సండే' కార్యక్రమం నగరంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. చిన్నా--పెద్దా తేడా లేకుండా నగరవాసులంతా ఒకే వేదికపై చేరి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ప్రజలతో కలిసి సందడి చేశారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. చిన్నారుల ఆటపాటలు, డ్యాన్స్‌లు, వినోద కార్యక్రమాలు సందడిని రెట్టింపు చేశాయి. పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా సరదాగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. స్థానిక కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజలకు ఒత్తిడి లేని జీవనం, ఆరోగ్యం, ఉల్లాసం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 'హ్యాపీ సండే' ప్రతి ఒక్కరికీ మధుర జ్ఞాపకంగా మిగిలేలా కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు.

నగరంలో సామాజిక ఐక్యతను పెంపొందిస్తూ, కుటుంబాలతో కలిసి సంతోషంగా గడిపే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.



# మహబూబ్‌నగర్‌లో ఘనంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ ఎదిర బైపాస్‌లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు.

ప్రత్యేక అతిథులుగా మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్, సయ్యద్ ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాణ్యమైన విద్య కీలకమని అన్నారు.

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన అవకాశాలు అందిస్తున్నాయని అభినందించారు.

వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ... మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ... మహబూబ్‌నగర్ ప్రాంతంలో ఈ విద్యాసంస్థ ప్రారంభం స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎ. రామస్వామి, ఎ. నరసింహులు, ఉమర్ కోత్వాల్, పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ కె. నరసింహులు, పాఠశాల యాజమాన్యం మొహమ్మద్ యూనుస్, విక్రం రానా, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.

# మహిళా బిల్లుపై రాజకీయాలు... ఓబీసీ కోటా అమలు చేయాలి

**- సంజీవ్ ముదిరాజ్**

**- మహిళా సాధికారితపై కాంగ్రెస్ కట్టుబాటు -- బీజేపీపై విమర్శలు**



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి బ్యూరో): మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాజకీయ ప్రయోజనాలు పొందాలని ప్రయత్నిస్తున్నదని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మహిళా బిల్లుకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ వ్యతిరేకమని బీజేపీ చేస్తున్న ప్రచారం హాస్యాస్పదమని ఆయన అన్నారు. మహిళా సాధికారిత కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కృషి చేసిందని, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ చట్టం ద్వారా మహిళలకు స్థానిక సంస్థల్లో భాగస్వామ్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేస్తూ, ప్రస్తుతం ఉన్న 543 పార్లమెంట్ స్థానాల ఆధారంగా వెంటనే అమలు చేయాలని కోరారు. డీలిమిటేషన్ ప్రక్రియను మహిళా బిల్లుతో ముడిపెట్టడం తగదని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ కోటా తప్పనిసరిగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ మాట్లాడుతూ, మహిళా బిల్లును ఆయుధంగా చేసుకుని ప్రతిపక్ష ఇండియా కూటమిని ప్రజల ముందు దూషించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం డ్రామాలు ఆడుతున్నదని విమర్శించారు.


టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, డీలిమిటేషన్ వల్ల దక్షిణాది మరియు ఈశాన్య రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ పలు సందర్భాల్లో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే అంశంపై ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు.


అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని మండిపడ్డారు. మహిళలను మోసం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.

ఈ సమావేశంలో నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, రాముని యాదవ్, ఫయాజ్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మీ భూమిని మీకు తెలవకుండా ఇతరుల పేరు మీదికి మారిస్తే శిక్ష తప్పదు

**కొల్లాపూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాల రైతులకు రైతన్నలకు భూ సమస్యలు పరిష్కారం కొరకు ఆఫీసుల చుట్టూ పదేపదే తిరిగి అలసిపోయి ఉన్న రైతన్నలు మేల్కొండి.మీ భూమిని మీకు తెలువకుండా ఇతరుల పేరు మీదికి మారుస్తే చట్ట పరంగా లీగల్ ప్రకారంగా అధికారులను శిక్షించే చట్టం ఉన్నది రైతులు తెలుసుకోవాలి. విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వేయర్, తహాసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు.తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు.రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు విషయంలో ఒక్కరి భూమి మరొక్కరి 1బి ఆడంగల్ మంజూరు చేస్తే ఆడంగల్ మరియు 1బి కరెక్షన్ కోసం రైతులు =ా= చట్టం కింద రెవిన్యూ డివిజనల్ అధికారి దగ్గర అప్పీల్ గాని, జాయింట్ కలెక్టర్ దగ్గరకు గాని అప్పీల్ వెళ్ళవలసిన అవసరం లేదు. సంబంధిత తహసిల్దార్ గారికి అర్జీ పెట్టుకోవాలి (మీ భూమి పత్రాలు చూపించి ఆ అర్జీకి జిరాక్స్ జతపరచాలి) మీతో విచారణ చేయకుండా మీ భూమిని ఇతరులకు ఆన్లైన్ నందు 1బి, ఆడంగల్, పట్టాదారు పసుపుస్తకం మంజూరు చేసినందుకు గాను విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహాసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. వీరి మీద చర్యలు తీసుకోమని పై అధికారులకు రైతులు ఫిర్యాదు చేయవచ్చు పై అధికారులు చర్యలు తీసుకొనకపోతే. స్థానికంగా ఉండే కోర్టులో ఆపిల్ చేసుకోవచ్చు రైతులు. తదుపరి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు క్రిమిల్ అప్పీల్ నెం 1837/2019 కింద శిక్షకు అర్హులు.తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల




మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు.
చట్టాలు సుప్రీంకోర్టు తీర్పులు రైతుల పక్షాన ఉన్నది. భూమికి సంబంధించిన పై అధికారుల అనుమతి అవసరం ఈ తీర్పు ప్రతి ప్రభుత్వ అధికారికి వర్తిస్తుంది.మీ భూమి ఇతరుల పేరు మీదికి మారిందని.ఎ ఒక్కరు.టెంక్షన్ పడకూడదనే రైతన్నలు రాష్ట్రమంతా ఆలోచన చేయాలి.నేను నా పోన్లో ఉన్న 25 వాట్సప్ గ్రూప్ మెంబర్స్కి.ఈమెసేజ్.పంపుతున్నాను.మీరు ఒక్కొక్కరు 200 మంది వాట్సప్ మెంబర్స్కు పంపితే 185000 మందికి ఈ విషయం తెలుస్తుంది వేలాది మంది రైతులు భూ సమస్యలో ఉన్న రైతులను మేలు చేసిన వాళ్ళం అవుతారు.

## విలేకరి కుటుంబానికి బీఆర్ఎస్ పరామర్శ



**కొల్లాపూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి**
కోడేరు మండల ఈనాడు పేపర్ విలేకర్ మామిడి పండ్ల ఈశ్వర్ తండ్రి నాగయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డీకి సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే ఈశ్వర్ నివాసం దగ్గరకు వచ్చి నాగయ్య గారి మృతి దేహానికి నివాళి అర్పించారు, అనంతరం నాగయ్య కుటుంబ సభ్యులను రఘువర్ధన్ రెడ్డీ గ్రామ ఉపసర్పంచి మాసయ్య సీనియర్ జర్నలిస్ట్ లాలయ్య గ్రామ అధ్యక్షులు శ్రీశైలం సాయి బాబు ఎస్సీ కాలనీ వాసులు
ఉన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగకు ఘన సన్మానం

### –దళిత ఉద్యమాల ముద్దుబిడ్డకు గ్రామస్థుల ఘన అభినందనలు

**చిన్నంబావి ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత, దళిత ఉద్యమాల ముద్దుబిడ్డ దేవని రమేష్ మాదిగకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు నీరడి సహదేవ్ మాదిగ మాట్లాడుతూ, దేవని రమేష్ మాదిగ గత రెండు దశాబ్దాలుగా దళిత ఉద్యమాల్లో నిబద్ధతతో పనిచేస్తూ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాలలో చురుకుగా పాల్గొని అనేక అవమానాలు, అణచివేతలు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా పోరాట పంథాను కొనసాగించిన అరుదైన నాయకుడని కొనియాడారు.గౌరవ సలహాదారు బండారు ఉమేష్ చంద్ర మాదిగ మాట్లాడుతూ, దళిత అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడికి ఈ అవార్డు రావడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవార్డులు అందుకొని యువతకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ, తాను సుదీర్ఘకాలంగా దళిత ఉద్యమాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనపర్తి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా దళిత హక్కుల సాధన కోసం మరింత



శక్తివంతంగా కృషి కొనసాగిస్తానని స్పష్టం చేశారు. తనతో పాటు ఉద్యమాల్లో పాలుపంచుకున్న సహచరులకు, అవార్డు సాధనలో తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై అభిమానంతో ఘన సన్మానం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు డి.ఎన్. శ్యామ్ ప్రసాద్ మాదిగ, గౌరవ సలహాదారులు బండారి కురుమూర్తి మాదిగ, బండారు ఉమేష్ చంద్ర మాదిగ, మండల నాయకులు బోరెల్లి స్వాములు మాదిగ, గ్రామ ప్రతినిధి నాగపూర్ రాములు మాదిగ, సీనియర్ నాయకులు బోరెల్లి నరసింహ మాదిగ, బండారు మహేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ



మల్దకల్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో డాక్టర్ వినయ్ న్యూరో హాస్పిటల్ సహకారంతో గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ నందిమల్ల వినయ్ కుమార్తో కలిసి సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని,చిన్నపాటి అనారోగ్య సమస్యలు వచ్చినప్పటికీ నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని గ్రామస్థులకు సూచించారు.ఈ ఆరోగ్య శిబిరంలో డాక్టర్ నందిమల్ల వినయ్ కుమార్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో కొత్త వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన

గద్వాల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):21వ,వార్డులో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు,కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.కొత్త కౌన్సిల్ ఏర్పడిన నేపథ్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు,భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్ట్ ప్రారంభించడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం సరైన నిర్ణయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.కొత్తగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం విశేషం.కార్యక్రమంలో ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,అన్ని పార్టీల కౌన్సిలర్లు పాల్గొన్నారు. బ్రాహ్మణుల వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ నిర్వహించి,టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేశ్ హాజరైన బిఆర్ఎస్ కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు.



## మజ్జిగ కేంద్రాలతో... ప్రజలకు ఉపశమనం

### – ఎమ్మెల్యే వంశీకృష్ణ

### –టీఎన్జీవోస్ కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రం ప్రారంభోత్సవం

**అచ్చంపేట ఏప్రిల్ (19 ప్రజాజ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో టిఎన్జిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన,మజ్జిగ కేంద్రాల వల్ల ప్రజలకు ఉపశమనం లభిస్తుందని, ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం అచ్చంపేట పట్టణ కేంద్రం నెహ్రూ చేవస్తా వద్ద టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ఆ సంఘం ప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ రిబ్బన్సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాల నేపథ్యంలో అచ్చంపేట పట్టణ కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చే, వివిధ గ్రామాల ప్రజలకు ఇలాంటి చలివేంద్రాల ద్వారా దాహార్తిని తీర్చుకోవడం ద్వారా ఉపశమనం లభిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామనాథం, సంఘం ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

**రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.**
**నారాయణపేట జిల్లా దామరగిద్ద వద్ద కానుకుర్తి రిజర్వ్వయర్ కు ఆయన భూమి పూజ చ**





నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు.గత ప్రభుత్వ దౌర్భాగ్యం వల్ల పాలమూరు రైతులు ఆగమైపోయారని మండి పడ్డారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మొదటి విడతను కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. సర్ ఆర్థర్ కాటన్ మాదిరిగా చరిత్రలో నిలిచిపోయేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రైతుల బాధలు తెలిసిన వాడిగా ఈ ప్రాంత బిడ్డ అయినందుకే మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని హామీనిచ్చారు. భారతదేశ చరిత్రలో నిలిచిపోయేలా రైతుల భూములకు అధిక మొత్తంలో పరిహారం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ ప్రాజెక్టు పూర్తి కావాలని కోరుకోవడం అభినందనీయమన్నారు. 4,500 కోట్ల బడ్జెట్ తో ఈ ప్రాజెక్టు ను పూర్తి చేస్తున్నామన్నారు. మరో 20 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తయితే ఇక్కడి ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన కానుకుర్తి గ్రామం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. .95 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడాన్నీ భవిష్యత్ తరాలు ఆదర్శంగా తీసుకుంటాయని పేర్కొన్నారు. మీ నిర్ణయాన్ని రాబోయే తరాలు స్మరించుకుంటాయని కితాబునిచ్చారు. ఇక్కడి రైతులకు వందనం చేస్తున్నామని, ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయిన కుటుంబాలకు బాధ్యతతో అండగా ఉంటామని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని హామీనిచ్చారు.

# నారాయణపేట జిల్లా కేంద్రం జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**ముఖ్య అతిథి గా హాజరు అయిన రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు మరియు మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్**





**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

ఈ రోజు నారాయణపేట జిల్లా కేంద్రం స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో జనసేనపార్టీ విస్తృత స్టాయి సమావేశం జరిగింది జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హజరు అయిన డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పార్టీ ని మరింత బలోపేతం దిశగా మనమందరం ముందుకు అడుగు వేయాలి పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
సమస్యల పైన పోరాడాలి
గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది ఇపుడు ఉన్న ప్రస్తుత పార్టీల పైన ప్రజలు విసుగు చెందారు రాష్ట్రం లో ప్రతి ఒక్కరు జనసేన వైపు చూస్తున్నారు అని ఆయన అన్నారు
యువత రాజకీయాల్లోకి రావాలి మార్పు తీసుకరావాలి యువతకు ఉద్యోగాలు రావాలి రైతుల సమస్యలు విని రైతులను పట్టించుకునే ప్రభుత్వం రావాలంటే మనమందరం కలిసి కట్టుగా పనిచేసి రానున్న ఎన్నికలలో జెండా ఎగరాలని ఆయన అన్నారు. వివిధ మండలాల జనసేన పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.ార్యక్రమంలో నారాయణపేట జిల్లా మక్తల్ నారాయణపేట మద్దూర్ కొత్తపల్లి మండలాల నుండి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి కేటీఆర్ సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్

**రంగాపూర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఆదివారం వ్యవసాయ సహకార సంఘం ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి కేటీఆర్ సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ ఆధ్వర్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రామస్వామి ,మేకల కృష్ణయ్య, సాయి, లక్ష్మయ్య, నరసింహ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పంది కడుపులో ఏనుగు పిల్ల జన్మించి మరణించిన దృశ్యం.

## కన్న పేగు బంధం దుఃఖం



**కొల్లాపూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంపెద్దకొత్తపల్లి మండల పరిధిలో ఉన్న పెద్దకారు పాముల గ్రామలో పంది కడుపులో ఏనుగు పిల్ల పుట్టడం విచిత్రంగా వింతలుగా చూస్తున్న దృశ్యం. పెద్ద కార్పాముల గ్రామ నివాసి ఎరుకల శివ తల్లి శాంతమ్మ జీవాలకు ఆదివారం రోజు సమయం మూడు గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటు చేస్తున్నది.పంది కడుపులో ఏనుగు పిల్ల జన్మించడం గ్రామంలో ప్రజలు విచిత్రంగా వింతలుగా ఉన్నది అని మాట్లాడుకుంటున్న దృశ్యం, పంది కడుపులో జన్మనిచ్చిన పంది పిల్లలను చుట్టుముట్టు ఉండగా ఏనుగు పిల్లపై పంది తల్లి చూసింది, అప్పటికే ఏనుగు పిల్ల మరణించి ఉంది. కన్నప్రేగు బంధం కన్నీటి దుఃఖం, అనంతరం స్థానిక గ్రామ ప్రజలు ఇలాంటివి విచిత్రాలు ఇంకా ఎన్ని జరుగుతాయో అని భయఆందోళనకు గురవుతున్న గ్రామస్తులు, అయోమయ పరిస్థితిలో ఉన్న గ్రామస్తులు ఆ గ్రామంలో ఏనుగు పిల్ల పుట్టడం కలహాలం రేపింది. గ్రామానికి మంచి జరుగుతుందా చెడు జరుగుతుందా అన్న ఆలోచనలో గ్రామ ప్రజలు నిమగ్నమయ్యారు. కాలజ్ఞానం రాసిన బ్రహ్మదేవుడు చెప్పిన నిజాలు ఒకదానికి ఒకటి జరుగుతూనే ఉన్నాయి, అనడానికి నిదర్శనం పంది కడుపులో ఏనుగు పిల్ల, అనంతరం 2026 సంవత్సరంలో ఇలాంటి విచిత్రాలు జరుగుతాయని ముందే కాలజ్ఞానంలో వివరించి రాసిన బ్రహ్మదేవుడు, తరువాత ఇంకా ఎన్ని అనర్థాలను మన కళ్ళ ముందు చూడాల్సి వస్తుందో అని గ్రామ ప్రజల ఆలోచనలు. కాలజ్ఞానం చెప్పిన ప్రకారంగా చూడాల్సినది తప్పుతలేదు,మనిషిని మనిషి గా చూసే రోజులు వెనకబడిపోతున్నాయి డబ్బు మదములో పడి మనిషిని ప్రేమించే గుణాన్ని మరిచిపోతున్న సమాజం.

# భారీగా రేషన్ బియ్యం పట్టివేత

**నారాయణపేట సీఐ శివశంకర్**

నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని విఠలాపూర్ గ్రామ శివారులో పాడుబడిన ఇంట్లో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన పక్కా సమాచారంతో నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో దామరగిద్ద ఎస్ఐ రాజు, డిటి ఆనంద్, సిబ్బంది 18,04.2026 రాత్రి సంయుక్తంగా దాడులు నిర్వహించారు.
ఈ దాడుల్లో మొత్తం 510 బస్తాలు (238 క్వింటాళ్లు) రేషన్ బియ్యం మరియు ఒక డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ( పిడిఎస్) బియ్యం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తికి సంబంధించినదిగా గుర్తించారు. అతను గత కొన్ని రోజులుగా దౌల్తాబాద్ మండలం పరిధిలోని గ్రామాల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి ఇక్కడ దాచి కర్ణాటక రాష్ట్రంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు.
పట్టుబడిన రేషన్ బియ్యం మరియు వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, డిటి పంచనామా పూర్తి చేసిన అనంతరం వెంకటేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు దామరగిద్ద ఎస్సై ఎస్ఐ రాజు వెల్లడించారు.



# బిజ్వార్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు అక్రమాలు

## చూసి చూడనట్టు ఉంటున్నా మండల అధికారులు

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)



నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలో అవినీతికి అక్రమాలకు తెరలేపిన ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు చూసి చూడనట్టు ఉంటున్న అధికారులు, ఉపాధి హామీ కూలీలు లేకున్నా వారి పేరు మీద మాస్టర్లు రాసుకొని డబ్బులు దండుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ అంజిలప్ప, బిజ్వర్ గ్రామానికి చెందిన బోయ జయమ్మ వైఫ్ ఆఫ్ బోయ ఆంజనేయులు , వాస్తవంగా వారు బొంబాయిలో వలస కూలీలు, కానీ గ్రామంలో అంజిలప్ప వారి పేరు మీద మాస్టర్ రాసుకొని 5000 రూపాయలు తీసుకున్నట్టుగా బాధితులు ఆరోపణ, బోయ ఆంజనేయులు మీద 7300 రూపాయలు వచ్చాయి అవి కూడా ఇవ్వాలని ఒత్తిడి పెడుతున్నట్టుగా బాధితుల ఆరోపణ, వారు ఈమధ్యనే బొంబాయి నుంచి గ్రామానికి వచ్చారు , దాంతో ఫీల్డ్ అసిస్టెంట్ అంజప్ప, బోయ జయమ్మ దగ్గరకి వెళ్లి మీ అకౌంట్లో ఉపాధి హామీ డబ్బులు పడ్డాయి ఇవ్వాలని చెప్పడంతో వారు 5000 రూపాయలు ఇచ్చారు, మళ్లీ బోయ ఆంజనేయులు మీ అకౌంట్లో 7300 డబ్బులు వచ్చాయి అవి కూడా ఇవ్వాలని చెప్పడమే కాదు ఒకవేళ ఆ డబ్బులు ఇవ్వకపోతే భవిష్యత్తులో మీకు ఉపాధి హామీ పని లేకుండా చేస్తానని బెదిరిస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు, ఈ విషయం మీద అనేకసార్లు మండల ఎంపీడీవో కి ఎంపిఓ కి అనేకసార్లు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్టు ఫీల్డ్ అసిస్టెంట్ కు మద్దతుగా వ్యవహరిస్తున్నట్టున మండల అధికారులు , అనేకసార్లు పత్రికా ప్రకటనల్లో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలని చెప్పి వచ్చినా చూసి చూడనట్టుగాన. వ్యవహరిస్తున్న మండలాధికారులు, ఇదే విషయం మీద జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం కూడా జరిగింది జిల్లా కలెక్టర్ ద్వారా ఎంపీడీవో ఎంపీవో లకు విచారణ చేయాలని చెప్పి ఆదేశిస్తే పై అధికారుల ఆదేశాలను సైతం పక్కనపెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ మీద ఎలాంటి విచారణ చేయకుండా కాలా యాపన చేయడం జరుగుతుందని బాధితులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, ఇంతటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు మీద అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని,? పెద్ద ఎత్తున గుసగుసలాడుతున్నారు, అనేకసార్లు ఈ ఫీల్డ్ అసిస్టెంట్ మీద ఉపాధి హామీ డబ్బులు మాయం చేస్తున్నట్టుగా పత్రికల్లో ప్రకటనలు వచ్చినా కూడా మండల. అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆంతర్యం ఏమిటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు, ఒకపక్క ఉపాధి కూలీలు ఉపాధికి రాకుండానే వారి పేరు మీద మాస్టర్లు రాయడం వెనుక ఫీల్డ్ అసిస్టెంట్ పాత్ర మాత్రమే ఉందా? లేక అధికారుల పాత్ర ఉందా? అనే విషయం మీద ఆ గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు, బోయ జయమ్మ బోయ అంజిలప్ప ఇంటి దగ్గర కు వెళ్లి మిగతా డబ్బులు ఇవ్వాలని చెప్పడమే కాకుండా మీరు ఎవరికైనా చెప్పారా ఎందుకు చెప్పారు అని చెప్పి వారిని లొంగదీసుకునే ప్రయత్నాలు కూడా చేయడంలో ఆంతరమేమిటి,? ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ అంజిలప్ప మీద కఠిన చర్యలు తీసుకొని ఇంకెంతమంది ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తున్నాడు కాబట్టి ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# ఎండల తీవ్రత పెరిగిన వేళ అప్రమత్తంగా ఉండాలి

## – చారకొండ మోహన్ కుమార్

**చిన్నంబావి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎండలు ఎక్కువగా ఉన్న వేళ తగు జాగ్రత్తలు తీసుకొని ఉండాలని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమైనది. అధిక ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు రావచ్చు. అందుకే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ముఖ్యమైన సూచనలు తగినంత నీరు తాగండి రోజుకు కనీసం 3--4 లీటర్ల నీరు తాగాలి. దాహం లేకపోయినా తాగడం మంచిది. మధ్యాహ్నం వేడి సమయంలో బయటకు వెళ్లకండి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 వరకు బయట తిరగడం తగ్గించండి. లేత రంగు, పలుచటి దుస్తులు ధరించండి కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. సూర్యరశ్మి నుంచి రక్షణ బయటకు వెళ్లేటప్పుడు టోపీ, అంబ్రెల్లా లేదా గుడ్డ ఉపయోగించండి తేలికపాటి ఆహారం తీసుకోండి మసాలా, వేయించిన ఆహారం తగ్గించి పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి. ఓఆర్ఎస్ లేదా నిమ్మరసం తాగండి శరీరంలో ఉప్పులు, నీరు సమతుల్యం ఉండేందుకు ఇది ఉపయోగపడుతుంది. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి వీరికి వేడి ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రత్యేక శ్రద్ధ అవసరం అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు. వాహనాల్లో పిల్లలు లేదా పెంపుడు జంతువులను వదిలి పెట్టకండి ఇది ప్రమాదకరం. గమనించాల్సిన లక్షణాలు (హీట్ స్ట్రోక్) అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు,చెమట రాకపోవడం, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి వైద్య సహాయం తీసుకోండి. ఈ చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎండల ప్రభావం నుంచి మనం సురక్షితంగా ఉండగలం, మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకోవచ్చు అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు.




# మహిళా బిల్లును అడ్డుకోవడం సరికాదు

**గండీడ్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**

మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ కాకపోవడం పట్ల బిజెపి మండల మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు సముచిత రాజకీయ హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ బిల్లును నిలిపివేయడం దురదృష్టకరమని ఆమె అన్నారు.మహిళల సాధికారతకు ఇది పెద్ద దెబ్బగా అభివర్ణిస్తూ, రాజకీయాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందకపోవడం వెనుక ఉన్న రాజకీయ కారణాలను ప్రజలు గమనిస్తున్నారని, మహిళల హక్కుల కోసం బిజెపి పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని తెలిపారు.ఇంకా మహిళా సాధికారతకు ఆటంకం కలిగించే చర్యలను ఖండిస్తూ, భవిష్యత్తులో మహిళా రిజర్వేషన్ బిల్లు తప్పనిసరిగా అమలు కావాలని ఆమె డిమాండ్ చేశారు.



# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న శ్రీ కృష్ణానంద స్వామి



**మల్దకల్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం సాయంత్రం జడ్చర్ల శ్రీగిరి అష్టలక్ష్మి క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు పూజ్యశ్రీ ఆచార్య కృష్ణానంద స్వామిజి సందర్శించుకుని ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు.ఆయనకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి,స్వామివారి శేష వస్త్రం అందజేశారు.మల్దకల్ మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం కార్యక్రమానికి విచ్చేసిన స్వామీజీ దేవాలయానికి వచ్చి స్వామిని దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# పెద్దమారూర్‌లో చారిత్రాత్మకంగా నిలిచిన జయంతి ఉత్సవాలు

చిన్నంబావి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో ఆదివారం జై భీమ్ నినాదాలతో మారుమోగింది. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుద్ధ వందనంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.సంఘం అధ్యక్షుడు బిజ్జ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు దాసరి వెంకటస్వామి, గడ్డం శివుడు, ప్రధాన కార్యదర్శి అన్నలదాసి నాగరాజు తదితరులు జై భీమ్ నినాదాల మధ్య జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రతిభావంతులను ఘనంగా సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమ ఉపాధ్యాయుడిగా దాసరి నాగరాజు సన్మానం పొందగా, గ్రూప్–3 ఉద్యోగాలు సాధించిన గడ్డం హరీష్, అన్నలదాస్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా దారా నందిని, ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థిని ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యా రంగంలో గడ్డం అశ్విని (ఓయూ ఫిజిక్స్), గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సర్పంచ్ కేతపగ జయమ్మ లక్ష్మయ్య, వార్డు సభ్యులు అన్నలదాసి పురేందర్, మూలే లక్ష్మి, రామకృష్ణ, డాక్టర్ దాసరి కళారంగా తదితరులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక రంగంలో ప్రతిభ చాటుకున్న వనజీవ రామయ్యకు గద్దర్ అవార్డు అందుకున్న సన్మాన చేశారు కార్యక్రమానికి మరింత శోభను తెచ్చింది.సామాజిక చైతన్యం, విద్యా పురోగతి, యువత సాధనలతో నిండిన ఈ వేడుకలు పెద్ద మారూర్‌లో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచాయి. జయంతి వేడుకలలో భాగంగా ఎంపీడీవో గడ్డం కృష్ణయ్య, దాసరి లక్ష్మణ్, కవి, కండక్టర్, ఓయూ తెలుగు విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం పద్మావతి తదితరులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు అధ్యక్షత వహించారు. డాక్టర్ గడ్డం పద్మావతి మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో సమాజంలోని అన్ని వర్గాల సమానత్వాన్ని కాపాడే విధంగా అనేక నిబంధనలు పొందుపరిచిన గొప్ప దూరదృష్టి గల నాయకుడు అంబేద్కర్ అని చెప్పారు.కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించగా, గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం విజయలక్ష్మి, నాగరాజు, దాసరి వెంకటస్వామి, గడ్డం శివుడు, గడ్డం శ్రీహరి, దాసి మధుసూదన్, మాజీ ఆడి నెంబర్ గడ్డం నరహరి గడ్డం శ్రీనివాసులు కానిస్టేబుల్ మహేష్, గడ్డం సురేందర్, దాసరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

